నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

శుక్రవారం | నవంబర్ 22. 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి కరాటేకి చందు ఎంపిక

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని చెన్నంగుల గడ్డ గ్రామపంచాయతీ తండాకు చెందిన కుర్ర చందు బాలానగర్ మండల కేంద్రంలో గల గీతాంజలి స్కూల్లో పదవ తరగతి చదువు తున్న చందు. రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు చందు ఎంపికైయిందని పలువురు తెలిపారు. ఈనెల 23వ తేదీన పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలో రాష్ట్రస్థాయి కరాటా పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న చందు విద్యార్థికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ రవి నాయక్‌లు ఆర్థిక సాయం అందజేశారు. ఎక్కువ పల్లికి చెందిన రేందర్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సాయం విద్యార్థికి అందజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ నవాబ్ పేట



మండల పరిధిలోని మరికల్ గ్రామంలోని గుడిపల్లి రవిందర్ అనే కిరాణా యజమాని అమాయక ప్రజలతో పీడీఎఫ్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేశారు. డంప్ చేసి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం తెలుసుకున్న చౌడాపూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ అహ్మద్ అబ్దుల్ మజీద్ అక్కడ వెళ్లి కిరాణా దుకాణంలో ఉన్న పీడీఎఫ్ బియ్యం ఆరు క్వింటాళ్ల (16 బ్యాగులను)ను సీజ్ చేశారు.కిరాణా దుకాణం యజమాని రవిందర్ పై నవాబ్ పేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ చౌడాపూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ అహ్మద్ అబ్దుల్ మజీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిరాణా దుకాణం యజమాని రవిందర్ పై కేసు నమోదు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వాస్పత్రి విద్యార్థుల పరామర్శించిన అదనపు కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నారాయణపేట జిల్లా మాగనూర్ జడ్.పి.ఉన్నత పాఠశాల లో ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ పరామర్శించారు .గురువారం ఉదయం అందించిన అల్పాహారం రైస్ పొంగల్ లో పురుగులు ఉన్నట్లు మీడియాలో వచ్చిన వార్తల గురించి విచారణ చెయ్యడానికి కలెక్టర్ ఆదేశాలు జారీ చెయ్యడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల ననుసరించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్‌డిఓ నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ తో కలిసి ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉదయం జరిగిన సంఘటన పై విచారించారు. ఆహార పదార్థాలు ల్యాబ్ టెస్ట్ కు పంపిం చాలని ఆయన ఆదేశించారు. ఉదయం రైస్ పొంగల్ అల్పాహారం లో పురుగు ఉందని చికిత్స పొందుతున్న ఒక విద్యార్థి ఆసుపత్రి వార్డ్ నర్స్ దృష్టికి తీసుకు వచ్చారు. వార్డ్‌నర్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ దృష్టి కి తీసుకురాగానే వెంటనే పొంగల్ బదులు ఉప్మా అల్పాహారం అందించాలని తెలిపారు. ఉదయం జరిగిన సంఘటనతో స్టోర్ రూం లో ఉన్న బియ్యం, పప్పులు పరిశీలించగా ఎటువంటి పురుగులు కనిపించలేదన్నారు.వాటిని తిరిగి నాణ్యతా పరీక్షకు పొంగల్ తో పాటుగా ల్యాబ్ టెస్ట్ కు పంపించితే. ల్యాబ్ టెస్ట్ లో ఆహార పదార్థాల్లో నాణ్యతా లోపం లేదని ప్రాథమికంగా నిర్ధారించినట్లు వారు వెల్లడించారు.వైద్య సహా యం ప్రత్యేక శ్రద్ధతో కొనసాగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

గొర్రెంక చెన్నమ్మ పార్థీవ దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన గొర్రెంక చెన్నమ్మ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు.చెన్నమ్మ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఆసత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారని తన కొడుకు గొర్రంక కృష్ణ తెలిపారు.తన తల్లి శవాన్ని నారాయణ పేట జిల్లా మెడికల్ కళాశాలకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ట్రైనీ వైద్య విద్యార్థులకు పలు రకాల అవయవాల పరిశీలనకు, అధ్యయనానికి పరీక్షలకు అవసరం ఉంటుందని చెప్పారు. తన తల్లి శవాన్ని ఇవ్వాలని కుటుంబ సభ్యులతో మాట్లాడి మెడికల్ కళాశాలకు ఇవ్వాలని ముందుగానే ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.వైద్య కళాశాలకు చెన్నమ్మ శవాన్ని నారాయణ పేట జిల్లా మెడికల్ కళాశాలకు అంబులెన్సు ద్వారా తీసుకెళ్ళారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన పల్లె యాదయ్య(32), రాయపల్లి గ్రామ పంచాయితీలో బొలుగం యాదమ్మ (65) అనారోగ్యంతో మరణించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపా యలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సిములు, మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, వట్టెం సత్యయ్య, పోలేమోని లింగం, పల్లె శేఖర్, దస్తగిరి, లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ నేరళ్ల గంగాధర్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, బీఆర్ఎస్ యువత మండల ఉపాధ్యక్షులు పాలెం మహేష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ మహేష్ గౌడ్, ఉద్దేష్ గౌడ్, పాలెం ప్రవీణ్ గౌడ్, పాశం నర్సింలు, హరికృష్ణ గౌడ్, బాబు గౌడ్, పర్వతాల్ గౌడ్, కటికె మైబు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మత్స్యకార కుటుంబాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తుందని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో సంబరాలు చేశారు. తిమ్మసానిపల్లి దగ్గర జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకుం టుందని తెలిపారు. చెరువుల్లో చేపల పంపిణీ ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,వాటి శ్రీహరి వారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, రామకృష్ణ, మనోహర్, లక్ష్మయ్య ,యాదగిరి నరహులు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

విధులు బాధ్యతలు కత్తి మీద సామలాంటిది : డీజీపీ

నవతెలంగాణ- జడ్చర్ల

విధులు బాధ్యతలు కత్తి మీద సామలాంటిదని ఐపీఎస్, విజిలెన్స్ ,ఎన్ఫోర్స్మెంట్ డీజీపీ కొత్తకోట శ్రీనివాస రెడ్డి అన్నారు. ఐపీఎస్ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం, జడ్చర్ల నందు 270 మంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కి చెందిన ఎస్టీటీ పీఎస్ 9 నెలల ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం జడ్చర్ల ఎస్టీటీ పీఎస్ హసింగ్ ఔట్ పరేడ్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడారు. ఈసందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఈ పాసింగ్ అవుట్ పరేడ్ శిక్షణ, క్రమ శిక్షణా ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ 9 నెలల కఠోర శిక్షణతో మీరు మంచి ప్రదర్శనిచ్చారు.దేశ సేవ చేయడానికి ఇంత మంచి ఉత్తమ పౌరులను కన్న తల్లిదండ్రులు,మీరు వీరిని పోలీసు శాఖకు అప్పగించినందున అభినందనలు తెలిపారు.ఒక రకంగా మన యొక్క విధులు బాధ్యతలు కత్తి మీద సామ లాంటివన్నారు. ప్రజలలో ఈరోజుకు పోలీస్ శాఖ మీద ఉన్న గౌరవం, అభిమానం రాష్ట్రంలో గాని దేశంలోగాని ఏ శాఖకు లేదన్నారు.పోలీస్ ఉద్యోగం అనేది అన్ని ఉద్యోగాల లాగాకాకుండా కుటుంబ ధర్మం కన్నా వృత్తి ధర్మం నికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాల్సిఉంటుందన్నారు. ఎందుకంటే ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు చేయాల్సి వుండాలి, ఇంకో విధంగా చెప్పాలంటే అనుక్షణం ప్రజలతో మమేకమై ప్రజల జీవితాల్లో భాగస్వాములై వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన డీటీసీ వైస్ ప్రిన్సిపల్ నరసింహులు డీజీపీని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జోన్ 7 జోగులాంబ, డీజీపిని శ్రీఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ డి జానకి, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల డీఐజీ గిరిధర్, ఐపీఎస్, డీటీసీ ప్రిన్సిపాల్ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీటీసీ వైస్ ప్రిన్సిపల్ నర్సింలు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్,డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి పాల్గొన్నారు.



ఎముకలు కొరికే చలి

- 15 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఏజెన్సీ నల్లమలలో 12 డిగ్రీలకు తక్కువే
- రోగాల బారిన పడుతున్న వారి సంఖ్య రెట్టింపు

జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పడిపోతున్నాయి. సమశీతోష్ణ మండలం అయిన పాలమూరులో చలి పెరిగి సామాన్యులు, రైతు కూలీలు బయటకు రాలేని స్థితి నెలకొన్నది. ఉదయం 8 దాటినా చలి వీడటం లేదు. సాయంకాలం ఐదు దాటకముందే చలి చుట్టేస్తోంది. డిసెంబరులో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు నవంబర్ చివరి వారంలో కనిపిస్తున్నాయి.ముఖ్యంగా నదీ పరివాహక లోతట్టు ప్రాంతాలు నల్లమల అటవీ ప్రాంతాలల్లో నివసించే వారి పరిస్థితి దయనీయంగా ఉంది. వేసవిలోనే ఎముకలు కొరిచే ఏజెన్సీ ప్రాంతంలో ఉంటుంది. ఇప్పుడు చలికాలం కావడంతో ఇక్కడ 12 డిగ్రీల కనీస స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ప్రతి ఏటా ప్రభుత్వాలు చలి తీవ్రతను తట్టుకోవడానికి చర్యలు తీసుకునేవారు.ఈసారి కూడా చలి పట్ల ఇబ్బందులు పడే చెంచులు గిరిజనులు, గ్రామీణ ప్రాంతాల వారు చలిని తుట్టకునే విదంగా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు కోరుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రతి ఏటా ఉష్ణోగ్రతల్లో మార్పులు కనిపిస్తున్నాయి. వేసవిలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినాయి. వర్షాలు అయితే గత 20 ఏళ్లలో ఎన్నడూ కురవని వర్షాలు కురిశాయి.వరదలు వచ్చి వాగులు వంకలు ఉప్పొంగాయి. 35 రోజుల పాటు శ్రీశైలం,జూరాల గేట్ల ద్వారా నీటిని కిందికి వదిలారు.ఇక ఇప్పుడు సైతం ఎముకలు కొరికే చలి జిల్లా ప్రజలను వణికిస్తోంది. రాత్రిపూట మంచు పొద్దస్తమానం చలితో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 13.4డిగ్రీల ఉష్ణాగ్రతలు నమోదయ్యాయి. నాగర్‌కర్నూల్‌లో 16 గద్వాలలో 15.5, వనపర్తి జిల్లాలో 16.7 డిగ్రీల ఉష్ణోగ్ర తలు నమోద య్యాయి. ఉదయం 8 గంటల లోపు కారులో ప్రయాణం చేయాలంటే.. తుంపరలా కురుస్తోంది. ఎదుట వస్తున్న వాహనం గుర్తించలేని స్థితి నెలకొంది. చిమ్మ చీకట్లో కనిపించే లైట్లు మంచు వల్ల చీకట్లను తలపిస్తున్నాయి.







వృద్దులు విలవిల : చలి పెరగడంతో వృద్దులు పిల్లలు విల విలలాడు తున్నారు.షటర్లు నెత్తికి రూమాలు లేనిదే బయటకు రావడం లేదు. ఆస్తమా పేషెంట్లు మంచం పడుతున్నారు. దమ్ము దగ్గుతో పడే బాదలు వర్ణణాతీతం. నల్లమల చెంచులు,లోతట్టు ప్రాంతాల వారు జబ్బులకు గురౌతున్నారు.ఉదయం 8 దాటిన తర్వాతనే బయటకు వస్తున్నారు. సాయం కాలం ఐదు అయ్యిందంటే చాలు ఇంట్లో నుండి బయటకు రావడం లేదు.

పెరుగుతున్న ఓపీ : పెరుగుతున్న చలి వల్ల వచ్చే రోగాలతో ఆసుపత్రులు నిండిపోతున్నాయి .ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రులు కిక్కిరిసి పోతున్నాయి. చిన్న రుగ్మతలకు వైద్యం అందిం చడానికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు వైద్యుల కొరత ఉందని పలువురు పేషెంట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చెంచులు: జిల్లాలో లోతట్టు ప్రాంతాల వారు చెంచులు నల్లమల గిరిజనులు తగ్గుతున్న ఉష్ణోగ్రతల వల్ల ఉక్కిరి బిక్కిరవుతున్నారు.ముఖ్యంగా నల్లమల చెంచులు గిరిజనులు చలితీవ్రతకు తట్టుకోలేక పోతున్నారు. సాధారణంగా వేసవిలోనే ఉష్ణోగ్రతలు పడిపోయే నల్లమలలో చలికాలం మరింత ప్రమాదరకంగా చలి ఉంటుంది.ఇంట్లోనే నెగడు పెట్టుకొని జీవనం సాగిస్తుంటారు. పెరుగుతున్న చలి వల్ల ఇండడానికి ఇల్లు కట్టుబట్టలు లేక అవస్థలు పడుతున్నారు.

పెరుగుతున్న ఊలన్ అమ్మకాలు : జిల్లాలో చలిని తట్టుకునే బట్టలు స్వేటర్లు, ఊలన్ బట్టలు అమ్మకాలు పెరిగిపోతున్నాయి.స్వేటర్లు, కుల్లలు, దుప్పట్ల అమ్మకాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే వీటిని అమ్ముకోవడానికి వ్యాపారులు దుఖానాలు పెడుతున్నారు. వీటికి ధరలు మూడింతలు పెంచి అమ్మకాలు చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికులు : పొద్దున లేచి వ్యవసాయ పనులు చేసే కూలీలు రైతులు చలికి వణికిపోతున్నారు. పత్తి తీయడం వరికోత పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు వెల్లాలంటేనే జంకు తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో వరి కోతలు పత్తి తీయడం పనులు జరుగు తున్నాయి. ఒకవైపు చలి మరోవైపు మంచు కురవడంతో పనులు ముందు కాసాగడం .పనికి పోకుంటే పత్తి రాలిపోతుందని చలికి బయపడి కూలీలు సైతం పనులకు రావడం లేదని రైతులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు.

26న మహాధర్నాను జయప్రదం చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు కార్మికల్లో కదిలి రావాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నవంబర్ 26వ జరుపుతున్న మహా ధర్నా కరపత్రాలను సీఐటీయూ ,ఐఎన్‌టియుసి ,ఏఐటీయూసీ, టియుసిఐ రైతు వ్యవ సాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎన్టి యుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ ఆటో యూనియన్ నాయకులు బాబుమియా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సుతారి తిరుమలయ్యలు మాట్లాడుతూ కేంద్రపాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు ,కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలు అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, కార్మికులకు కనీస వేతనాలు 26000 అమలు పరచాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.కాంట్రాక్ట్ విధానాన్ని ఉపసంహరించాలని, పెన్షన్ 10000 అందరికీ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపి రక్షణ రైల్వే, ఆరోగ్యం, విద్యా విద్యుత్తును ప్రైవేటీకరించకుండా, గృహాలకు ఉచిత విద్యుత్ 300 యూనిట్స్ వరకు ఇవ్వాలన్నారు. అటవీ హక్కుల చట్టం 2006ను పటిష్టంగా అమలు పరచాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు అమలు చేసి ,రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఇందులో రాజ్ కుమార్ ,సత్యం పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విద్యార్థులను వారు పరామ ర్శించారు. నారాయణ పేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిన్న 20 మంది విద్యార్థులకు పైగా ఫుడ్ పాయిజన్ కు గురికావడం ఆందోళనకరంగా మారిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు విద్యార్థులను ఎస్ఎఫ్ఐ నాయకులు పరామర్శించి వారితో మాట్లాడారుభోజనంలో పురుగులు వస్తున్నాయని, ఉడికి ఉడకని అన్నంతో పాటు ఉడికి ఉడకని గుడ్డు కూడా పెడుతున్నారని వారన్నారు. కడుపునొప్పితో బాధపడుతున్న విద్యార్థులు ఎన్నిసార్లు ఉపాధ్యాయులకు చెప్పిన పట్టించు కోవడంలేదన్నారు. వంట చేసేందుకు నిర్మించిన వంట గదితో పాటు పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఆహారం సరిగా లేక విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన ప్రభుత్వ హాస్పిటల్లో కూడా ఉదయం పురుగులతో కూడిన ఉప్మాను పెట్టడం దుర్మార్గమైన పరిస్థితి అన్నారు. హాస్పిటల్ సూపర్డెంట్ సంపత్ కుమార్ సింగ్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వాస్పత్రి సూపర్డెంట్ సంపత్ కుమార్ సింగ్‌ను సస్పెండ్ చేయా లని వారు డిమాండ్ చేశారు.లేనిచో పెద్దఎత్తున ఆందోళన చేతమన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షులు ఈశ్వర్, నాయకులు బన్నీ నందు సాయి , మణికంఠ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్యార్థులు చిన్నతనం నుంచి శాస్త్రీయ వైఖరిని పెంచుకొని ప్రగతి పథంలో పయనించాలని మహబూబ్ నగర్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్.వి .ఎం హాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన చెకుముకి మండల స్థాయి సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాస్త్రీయ విద్యా విధానం సాధనలో ప్రభుత్వాలు సైతం కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు. అంతకుముందు మహబూబ్ నగర్ మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన వందలాది విద్యార్థులు చెకుముకి టెస్టును ఆసక్తిగా, చర్చించు కుంటూ రాశారు. ప్రైవేటు పాఠశాలల విభాగ ంలో దక్ష హైస్కూల్, మౌంట్ బేసిల్ హైస్కూల్లకు చెందిన విద్యార్థులు, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో మోడ్రన్ హై స్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ తెలుగు మీడియంలో శాసాబ్ గుట్ట హైస్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ గ్రామీణ విభాగంలో కోడూరు హై స్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విభాగంలో భగీరథ కాలనీ ..మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు విజేతలగా నిలిచి జిల్లాస్థాయి పరీక్షల్లో స్థానం సంపాదించారు.విద్యార్థులందరికీ బహుమతులను, ప్రశంసాపత్రాలను అందించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబ నగర్ మండల ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, జేవివి ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, ఆర్. ప్రమోద్ కుమార్, రమాదేవి, పరిమళ, అరుణ, గైడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : మండల స్థాయి చెక్ ముఖీ పరీక్షలను గురువారం రాజాపూర్ మండల కేంద్రం లోని రాజపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహి ంచారు. మండల స్థాయి ప్రభుత్వ పాఠశాల



నుండి తెలుగు మీడియం నుండి మొదటిగా స్థానంలో రంగారెడ్డి గూడ, ఆంగ్ల మీడియం నుంచి రాజాపూర్ మొదటిస్థానంలో, కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం శ్రీ ప్రతిభా విద్యనికేతన్ పాఠశాలకు వచ్చారన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావ్,పాఠశాల ఉపాధ్యాయులు ఉమ్మడి మండలలా జేవీవీ ఇంచార్జ్ శ్యాంసుందర్ వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.



మిడ్జిల్ : విద్యార్థులలోని నైపుణ్యత గుర్తించడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ టీఎస్ యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రాంరెడ్డి, మండల అధ్యక్షులు వెంకటయ్య, హెచ్ఎంలు సరస్వతి ,వెంకటయ్య, రమేష్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి

నవ తెలంగాణ- మహమ్మదాబాద్



రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని హెరిటేజ్ వెటరినరీ డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో హెరిటేజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అలాగే పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమంతంగా ఉండాలని సూచించారు. పశువుల ఆరోగ్యం కోసం హెరిటేజ్ డైరీ ద్వారా అన్ని రకాల వ్యాధులకు మందులు ఉచితంగా ఇస్తూ నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత,వంధ్యత్వంలో ఖనిజ మిశ్రమం ఉపయోగం,పాలల్లో కొవ్వు ఎస్ఎన్ఎఫ్ కోసం సమతుల్య దానా తాము సూచించిన మోతాదులో వాడాలని తెలిపారు..అనంతరం ఉచితంగా మందులను పంపిణీచేశారు. అనంతరం ఉచిత ంగా మందులను పంపిణీచేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ పవన్ కుమార్, హెరిటేజ్ నంచర్ల డైరీ మేనేజర్ హజి శరీఫ్ ,సూపర్ వైజర్ చిన్నయ్య, పాలసేకరణ ప్రతినిధి నరసింహారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

10 ఏళ్లలో ఉమ్మడి జిల్లాకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 15 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాలో చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కురుమూర్తి జాతర దర్శనానికి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యేలతో కలిసి విలేకరులతో మాట్లాడిన తీరు చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలనపై కుళ్ళుకుంటున్న హరీష్ రావును ఇక ప్రజలందరూ కులేశ్వరావు అని పిలవాలని పిలుపునిచ్చారు. 2015 జూన్ 11వ తేదీన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి పక్కలో అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు ప్రజల సాక్షిగా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తావన్న ప్రాజెక్టు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. కోయిల్ సాగర్ ఎత్తు ఎత్తి 50 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్న మాటలు 10 సంవత్సరాల్లో ఏమీ చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సంఘం బండ రిజర్వాయర్ నెట్టెంపాడు ఇలా చెప్పుకుంటా పోతే గత రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన పనులు మాత్రమే నేటికీ కనిపిస్తున్నాయని తెలిపారు. రాకరాక మన ఉమ్మడి జిల్లా వ్యక్తి ఈ రాష్ట్రస్థాయి ముఖ్యమంత్రిగా ఉండి జిల్లా అభివృద్ధి కోసం అనేక పథకాలు నిధులు ఇస్తూ అనునిత్యం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి పై చిల్లర ఆరోపణలు చేస్తున్న రంగా బిర్లాలు ఫస్టు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరి మార్చు కోకపోతే ప్రజలే తరిమి తరిమి కొడతారని అన్నారు.విలేకరుల సమావేశంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గ్రంథా లయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన

మిడ్జిల్ : మండలంలోని దోనూర్, కంచనపల్లి గ్రామలలో గురువారం తాసిల్దార్ రాజు వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను పరిశీలించారు. వడ్లను నాణ్యతతో రైతులు కొనుగోలు సెంటర్లో అమ్మాలని సూచించారు. ప్రభుత్వం వరి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఎవరు కూడా దళారులకు మధ్యవర్తులకు అమ్ముకోవద్దని సూచించారు. కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు ఉంటే వెంటనే సిబ్బంది మండల అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు, ఏఈఓలు, వివో ఏ జంగయ్య పాల్గొన్నారు.

హలో మాల చలో హైదరాబాద్

మిడ్జిల్ : డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహిస్తున్న మాలల సింహ గర్జనను విజయ వంతం చేయడానికి ప్రతి మాలబిడ్డ తరలివచ్చి విజయ వంతం చేయాలని మాలమహానాడు జిల్లా కో కన్వీనర్ పట్నం బంగారు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని దోనూరు గ్రామంలో జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హలో మాల చలో హైదరాబాద్ కరపత్రాన్ని స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమాకాంత్,పవన్ కుమార్ పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

నవాబ్ పేట : టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ అన్నారు. ఏసీఎఫ్ క్యాంప్ నిర్వహించి ,క్యాంపులో భాగంగా మొత్తం 90 అనుమానితులకు ఎక్స్రే తీయడం మరియు32 మందికి తెమ్మడ పరీక్ష చేశామని తెలిపారు. డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నవాబుపేట ఉప కేంద్ర పరిధిలో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేటందుకు ఏసీఎఫ్ క్యాంప్ నిర్వహించామన్నారు. క్యాంపులో భాగంగా వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్పీ డాక్టర్ తేజస్విని సుపర్వైజర్ శ్రీనివాసులు,విజయ, ఫార్మసిస్ట్ రాఘవేందర్, హెల్త్ అసిస్టెంట్లు శరభలింగం,శ్రీనివాసులు,కృష్ణ, పీఎండీటీ గోపాలకృష్ణ,ల్యాబ్ సూపర్వైజర్ బాలరాజ్ ఎస్టీఎస్ రాజు ఏఎన్ఎంలు శకుంతల,పాల్గొన్నారు.

పాలమూరులో క్రీడాకారుల సంబరాలు

మహబూబ్ నగర్ : అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈనెల 10 నుంచి 17 వరకు జరిగిన ప్రపంచ క్యారమ్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు మెరుగైన ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు క్యారమ్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్తాఫ్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు శ్రీనివాస్, మహ్మద్ అరిఫ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకాలు, స్విస్ లీగ్ ఈవెంట్లో ఆదిత్య రజత పతకం, హకీం క్యాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో పతకాలు రావడంపై సంబరాలు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్పీ. వెంకటేశ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్యారమ్స్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సమద్ ఖాన్, డాక్టర్ బ్రిజేష్ చౌడా, డీఎస్ఏ కోచ్ లు సునీల్ కుమార్, పర్వేజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
శుక్రవారం | నవంబర్ 22, 2024 | www.navatelangana.com

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

• అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వనపర్తి

కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం వనపర్తి మండల పరిధిలోని అంకూర్, ఘనపూర్ పరిధిలోని షాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరిగి జ్వరాల బారిన పడ్డవారి వివరాలు సేకరించి, రక్తన మూణాలను సేకరించాలన్నారు. రక్త పరీక్షలు చేసి మందులు అందజేయాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల సర్వే గురించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమవర్ధన్, డాక్టర్ శ్వేత, డాక్టర్ భాగ్యశ్రీ, డాక్టర్ కరుణశ్రీ, సూపర్వైజర్ కమలమ్మ, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ



బాలింతతొ మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ ఓపి రిజిస్టర్, ఇన్‌పేషెంట్, డెలివరీ, సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. అదే విధంగా మిషన్ మదుమేహ కార్యక్ర మంలో భాగంగా దుప్పల్లిలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న షుగర్ టెస్టులను పరిశీలించారు. అవసరమైన వారికి కన్ఫర్మేషన్ టెస్ట్ నిర్వహించి సరైన మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవానిరెడ్డి, డాక్టర్ రతన్‌కుమార్, వైద్య సిబ్బంది శ్రీదేవి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు సాధించుకున్న మున్సిపల్ కార్మికులు



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నవతెలంగాణ-వనపర్తి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి పెండింగ్ వేతనాలను సాధించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే .సునీత మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల 5వ తేదీలోపు ఇవ్వాల్సిన వేతనాలు ప్రతినెల ఆలస్యంగా ఇస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రతినెల 1వ తేదీన తీసుకొని కార్మికులకు 21వతేదీ వరకు చెల్లించడం లేదని ఆరోపించారు. ప్రతి నెల 5వ తేదీ వరకు పూర్తి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, వాటర్ వర్కర్స్ పట్టణ అధ్యక్షుడు శాంతయ్య, పట్టణ కార్యదర్శి నరేష్ గౌడ్ , శానిటేషన్ వర్కర్స్ పట్టణ అధ్యక్షుడు లాల్, పట్టణ కార్యదర్శి పి.గోపాల్, సీనియర్ నాయకులు బాలు, యాదగిరి, కురుమూర్తి, వెంకటమ్మ ,రాణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రజని

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలుర రెసిడెన్సీ పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి వి.రజిని మాట్లాడుతూ 3 లక్షల లోపు ఆదాయం గల వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందన్నారు. ఉచిత న్యాయ సహాయం పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలు, గృహ హింస చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మైనర్లు వాహనాలను నడపరాదన్నారు. బాల్యవివాహాలు చేయరాదని, పిల్లలతో పనులు చేయించరాదన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపార. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి.కృష్ణయ్య , సఖి కేంద్ర కార్యనిర్వాకురాలు కవిత, ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద వికలాంగురాలికి రావుల చేయూత



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగురాలు మహేశ్వరికి మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయంతో గురువారం కుట్టు మిషన్ అందజేశారు. మహేశ్వరి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక పాత్రికేయుడు బీఆర్ఎస్ యువనాయకుడు వడ్డె రమేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన రావుల చంద్రశేఖరరెడ్డి కి వివరించారు. తక్షణమే స్పందించిన రావుల ఆర్థిక సాయం అందజేయడంతో యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్ కిషోర్ కుమార్ రెడ్డి మహేశ్వరికి కుట్టుమిషన్ ఇప్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరి కుటుంబ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, ముని స్వామి, రామకృష్ణ, గోఖారి, రవిగౌడ్, అంజి, బాలకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలో మత్స్యకార కార్మిక సహకార సంఘాల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార కార్మిక సహకార సంఘం భవనం ఎదుట మత్స్యకార జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ కుల స్తులను బీసీ డీ నుంచి ఏ లోకి చేర్చాలని, మత్స్యకారుల పిల్లలకు విద్య ఉద్యోగా అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని. నీటిపై, చెరువులపై హక్కు కల్పిం చాలని, ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా వెయ్యి కోట్లు, మత్స్య శాఖకు 3000 కోట్ల నిధులు బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్మిక సహకార సంఘం నాయకులు గోనెల బాలస్వామి, చింతకాయల కురుమూర్తి, గోనెల సహదేవుడు, చింతకాయల మహేష్, భీముడు, సింగనమోని శ్రీనివాసులు, దేవి ప్రసాద్, వెంకటేష్, పురుషోత్తం,రాముడు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ అంటే నిజం

- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైన్స్ కిట్లు
- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీయాలి: డీఈఓ
- రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని, ఇన్స్పిరేషన్ అవార్డుల కార్యక్రమం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

నవతెలంగాణ-వనపర్తి

సైన్స్ అంటే నిజం అని ఇది జీవితంలో చాలా ముఖ్యమైనదని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సూర్యచంద్ర ప్యాలెస్ హైస్కూల్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న 52వ రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని, 12వ ఇన్స్పిరేషన్ అవార్డుల కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు సరైన సైన్స్ కిట్ లేకపోవడం వల్ల ఆ సబ్జెక్ట్‌లో వెనుకబడి పోతుంటారని అందువల్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యా పరంగా ముందుండే వనపర్తిని వైజ్ఞానిక పరంగాచ కూడా ముందుంచేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, స్ఫూర్తి పొంది భవిష్యత్తులో ఐఐటీ, ఎయిమ్స్ వంటి కళాశాలల్లో సీట్లు సాధించి జిల్లాకు పేరు తేవాలన్నారు.

జిల్లా విద్యా శాఖాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ నేటి నుంచి 3 రోజుల పాటు సైన్స్ ఫెయిర్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ 12వ ఇన్స్పిరేషన్ అవార్డు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ స్థాయిలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులు, సీనియర్ స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనే ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారిని డిసెంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఇన్స్పిరేషన్ అవార్డుల్లో మొదటిస్థానం పొందిన వారికి స్కాలర్ షిప్ అందజేస్తారని తెలిపారు. ప్రపంచం వేగంగా అభివృద్ధి సాధించేందుకు విజ్ఞాన శాస్త్ర మేనని, వనపర్తి జిల్లా విద్యార్థులను విజ్ఞాన శాస్త్ర పరంగా అభివృద్ధి సాధించేందుకు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయు లు కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఎం ఈవోలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







వికలాంగుల పట్టుదలతో స్ఫూర్తి పొందాలి: కలెక్టర్



పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

వికలాంగుల పట్టుదల, కృషిని చూసి సకలాంగులు స్ఫూర్తి పొందాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వికలాంగుల క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వికలాంగులకు ట్రై సైకిల్ పరుగు, చెస్, క్యారం, షార్ట్‌పుట్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వికలాంగులు ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్య సాధనకు వైకల్యం అడ్డురాదన్నారు. సంక్షేమ శాఖ ద్వారా పార ఒలింపిక్ మాదిరి జిల్లాలో వికలాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తోంన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి డిసెంబర్ 3న జరిగే ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజే యనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖాధికారి లక్ష్మమ్మ, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తాసిల్దార్ రమేష్‌రెడ్డి, జిల్లా వికలాంగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రుణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

వనపర్తి : ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఇప్పటికే మంజూరైప రుణాలను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2018-19లో స్వయం ఉపాధి కోసం ఎస్సీ శాఖ ద్వారా మంజూ రైన 39 రుణాలు, గిరిజనులకు సంబంధించి ట్రైకార్ రుణాలను, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను వేగంగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాయోజన, సురక్ష బీమా యోజన పథకాలను ఖాతాదారులకు అమలు చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, కాలేజీల్లో క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, బ్యాంకర్లు పాల్గొన్నారు.

బాల్యవివాహం చట్టరీత్యా నేరం

• తాసీల్దార్ అబ్రహాంలింకన్



తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మదనాపురం

బాల్యవివాహాలు చేయడం చట్టరీత్య నేరమని తాసీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి, లట్టుపల్లి గ్రామానికి చెందిన వారు మైనర్ కూతురికి పెళ్లి నిశ్చయం చేశారనే సమాచారంతో జిల్లా, మండల అధికారులు గ్రామానికి చేరుకొని తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికను వనపర్తి జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రానికి తరలించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసన్నకుమారి, పోలీస్ అధికారులు, సఖీ కేంద్రం సిబ్బంది, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి



వినతి పత్రం ఇస్తున్ననాయకులు

నవతెలంగాణ -వీపనగండ్ల

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలంటూ గురువారం ధర్మ సమాజ్‌పార్టీ (డీఎస్‌పీ) జిల్లా నాయకుడు బలరాం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసీల్దార్ కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. నిరుపేదలకు విద్యా, వైద్యం ఉపాధి కల్పించడంలో విఫలమైందన్నారు. అర్హులైన వారందరికీ రెండు ఎకరాల సాగుభూమి, 200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేజీ టూ పీజీ వరకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్‌పీ మండల అధ్యక్షుడు రామకృష్ణ,, నాగరాజు, మనికుమార్, అంజి, శేఖర్, జీవరత్నం, శివ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళ శక్తి పథకంతో ఆర్థికాభివృద్ధి : ఎమ్మెల్యే జీఎంఆర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీ.మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ- మదనపురం

ఇందిరా మహిళాశక్తి పథకంతో ఆర్థికాభివృద్ధి సాదించవచ్చుని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని 7 లక్షల 50 వేల కోట్ల అప్పుల్లో ముంచి చిప్ప చేతికిచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను అమలు చేస్తోందన్నారు. తమ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ద్వారా ఆర్థిక చేయూత నందించి ప్రోత్సహిస్తోందన్నారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కురుమూర్తి పుణ్యక్షేత్రం అభివృద్ధిని పట్టించుకోలేదని, పాలమూరు జిల్లా వాసులు కురుమూర్తి అలయాభివృద్ధి గురించి ప్రస్తావిస్తే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రూ. 110 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాక, దేవస్థానం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు అడిగిన వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రిపై బురద చల్లేందుకు నెల్విడీ వద్ద రైతుల పేరుతో నలుగురు బీఆర్ఎస్ కార్యకర్తలను సెట్ చేయించి వారికి రుణమాఫీ జరగలేదని, తాము పండించిన ధాన్యాన్ని కొనడం లేదని అబద్ధాలు మాట్లాడించారని విమర్శించారు. అనంతరం మదనపురంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

మత్స్యకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. చేపల వేట చేసుకునే మత్స్య కారులందరికీ చెరువులపై పూర్తి హక్కులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టుకు మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఈ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారు ఈనెల 28వ తేదీన వనపర్తిలో జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అదేవిధంగా పెబ్బేరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు పెరుమాళ భాస్కర్, జిల్లా కోశాధికారి పి.నాగశేషు, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయురాలు శ్రీవిద్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ , గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ పోటీల్లో కల్వరాల గ్రామానికి చెందిన విద్యార్థులు అభినవ్, లోకేష్, యశ్వంత్ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు ఎంఈఓ నరసింహ, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు, బొల్లారం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రఘు ప్రశంస పత్రాలు అందజేశారు.

జిల్లా కేంద్రంలో ఈ నెల 25న నిర్వహించే జిల్లాస్థాయి టెస్టులో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రాజవర్ధన్ చారి, ఉపాధ్యా యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి గృహప్రవేశం, ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవ సందర్భంగా మత్స్యకారుల జెండా ఆవిష్కరణ, బాలకిష్ట పురం గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, కతేపల్లి గ్రామంలోని పార్వతీ పరమేశ్వర దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆరెపల్లి, వీరరాఘవపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. యా కార్యక్రమాల్లో తాసీల్దార్ షేక్ చాంద్‌పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మాక్ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

గ్రూప్-2 పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న మైనార్టీ అభ్యరుల కోసం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాక్ పరీక్ష నిర్వహిస్తున్నాట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డి.సుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ఆసక్తిగల మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 29 సాయంత్రం 5 గంటలలోగా జిల్లా మైనార్టీ సంక్షే మ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం ఫోన్‌నెంబర్ 72078 54914ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే రాష్ట్రీయ వికలాంగుల సాధికారత అవార్డు 2024 కోసం ఆసక్తిగల వికలాంగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు . ఆసక్తి గల వారు సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి ఈనెల 29 సాయంత్రం 5గంటల లోపు సంచాలకులు వికలాంగులు ,వయోవృద్ధులు, మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, హైదరాబాద్ కార్యాలయం మలకపేటలో అందజేయాలని మరిన్ని వివరాల కొరకు www. wdsc.Telangana.gov.in లో లాగిన్ కావాలని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని తుంకుంట వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు స్పెషల్ పార్టీ పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై రాణి వివరాల మేరకు తూముకుంట గ్రామానికి చెందిన మంగదొడ్డి వెంకటస్వామి ఎలాంటి అనుమతులు లేకుండా తూముకుంట వాగు నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా స్పెషల్ పార్టీ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలి పారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

జిల్లా మహా సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -వీపనగండ్ల

వచ్చే నెల 6న నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మహా సభను విజయవంతం చేయాలని సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొల కలపల్లి పరుశరాముడు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మెస్ ఎఫ్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి పరశురాముడు మాదిగ హాజరై మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 6న నిర్వహించే ఎంఎస్ఎఫ్ మహాసభలకు భారీ ఎత్తున విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా దయ్యపు కృష్ణను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవని మహేష్, జిల్లా నాయకులు దయ్యపు రవివర్మ, ప్రవీణ్, మండల నాయకులు రాముడు, మీసాల రాజశేఖర్, దయ్యపు నాని, గడ్డమీద కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | నవంబర్ 22. 2024 | www.navatelangana.com

పేదలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం : ఎంపీ ,ఎమ్మెల్యే



అచ్చంపేట : పేదల ఇంట్లో ఆడ కూతురు పెళ్లి జరుగుతే ఆర్థిక ఇబ్బం దులు వస్తాయని ఉద్దేశంతో ప్రభు త్వం కల్యాణ లక్ష్మి పథకం అమ లు చేయడం జరుగుతుంది. పేదల ఇంట్లో అమ్మాయి పెళ్ళికి లక్ష 1,16 వేల రూపాయలు మంజూరు చేయ డం జరుగుతుందని ఎంపీ మల్లు రవి, వంశీకృష్ణ తెలిపారు.గురువారం పట్టణం లోని ఎమ్మెల్యే అంబేద్కర్ ప్రజాభవన్లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 450 మంది షాదీ ముబారక్, కళణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి మల్లేష్, గోపాల్ రెడ్డి, కట్టా అనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని, మండల కేంద్రంలోని 2వ అంగన్వాడీ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని స్టోర్ రూమ్, కిచెన్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్, విద్యార్థుల గదుల ను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అనంతరం హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారికి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాన్ని సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వంటగదిని పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేయాలని సూచించార.మెనూ ప్రకారం ఆహారం అందించకపోతే తమకు తెలియజేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.వసతిగృహంలో ఉన్న 150 మంది విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా అప్సర్ నాజిమ్ అలీ, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్, వార్డెన్ రామకృష్ణ , అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి, అంగన్వాడీ టీచర్ మాసమ్మ తదితరులు ఉన్నారు.

మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

- ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు. నరసింహ

అచ్చంపేట :రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు అజనముని నరసింహ అన్నారు.గురువారం అచ్చంపేట ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ .. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారంగా చేప పిల్లలను ఆయా చెరువులలో రిజర్వాయర్లలో విడుదల చేయాలన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలలో చెరువులు కుంటలు రిజర్వాయర్లు నీటితో కళకళలాడుతున్నాయి చేప పిల్లలను అధిక స్థాయిలో విడుదల చేయాలన్నారు. చంద్ర సాగర్ రిజర్వాయర్ ల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మత్స్యశాఖ అధికారుల నిబంధన మేరకు 42 రకాల మత్స్య సంపద ఉన్నట్లు తెలుస్తుంది. మత్స్య సంపదకు సంబంధించిన మత్స్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తాలూక ప్రధాన కార్యదర్శి పదిర బాలరాజు, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్లు వెంకటయ్య ,పిట్టల నరేష్ ,కోశాధికారి పాపయ్య నేతలు రేణయ్య, దశరథం, సైదులు,వెంకటయ్య ,రవి ,లింగస్వామి, సత్యనారాయణ, అశోక్, పీరయ్య వెంకటయ్య విష్ణు, భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణలను తనిఖీ

బిజినేపల్లి : ఎరువుల దుకాణాల్లో నాగర్ కర్నూల్ ఏడీఏ గురువారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, ఎరువుల, విత్తనాల నిల్వలను పరిశీలించి మాట్లాడారు. ప్రతి రైతుకు విక్రయించిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారకాల బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. కల్తీ విత్తనాలు, కాలం చెల్లిన పురుగుల మందులను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణందారుడి లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన ఎరువులను, పురుగుల మందులను మాత్రమే రైతులకు ఇవ్వాలని స్వంతంగా అంటగట్టవద్దని హెచ్చరించారు. లట్టుపల్లి, బిజినేపల్లి తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేసినట్లు తెలిపారు.

కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించండి

- వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.జగ్గు నాయక్

నవతెలంగాణ- కొల్లాపూర్‌రూరల్

డీఏపీ ఎరువుల లభ్యత తక్కువగా ఉన్నందువల్ల వాటి స్థానంలో కాంప్లెక్స్ కేరువుల వాడకాన్ని పెంచాలని ప్రోత్సహించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జగ్గు నాయక్ అన్నారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రం రైతు వేదిక నందు ఫర్టిలైజర్ డీలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఈయన మాట్లాడుతూ.డీఏపీ ఎరువుల లభ్యత తక్కువగా ఉన్నందువల్ల వాటి స్థానంలో కాంప్లెక్స్ కేరువుల వాడకాన్ని పెంచాలని ప్రోత్సహించాలని డీలర్లకు సూచించారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి సి. చిన్న హుస్సేన్ యాదవ్, పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ అధికారిని శిరీష, కోడేరు మండల వ్యవసాయ అధికారిని నాగజ్యోతి, పెంట్లవెల్లి మండల వ్యవసాయ అధికారి వికాస్ ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

500 చదరపు గజాల స్థలం ముధిరాజులదే

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని డాక్యుమెంటు నెంబరు 1111 ఆఫ్ 199-1 గల 500 చదరపు గజాల స్థలం ముధిరాజులదే అని ముధిరాజుల సంఘం ప్రధాన కార్యదర్శి తూర్పు కుమారస్వామి ముధిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఆర్ఐడి పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సాలు ఈనెల 27,28,29లో జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానుండటంతో ప్రాధాన్యత సంతరించు కున్నది. ఇందులో బాగంగా ముదిరాజుల భూమిని వాహనాల పార్కింగు కోసం కొల్లాపూర్ మున్సిపల్ 10 వార్డు కౌన్సిలర్ రహీమ్ పాష నర్సింహరావు చదును చేస్తుండగా ముదిరాజులు ఎందుకు చదును చేస్తున్నారని ప్రశ్నించారు.దీంతో వారు స్పందిస్తూ.. సీఎం కార్యక్రమానికి వీలుగా ఈ స్థలం పార్కింగుకు ఉపయోగించుకుంటామని కార్యక్రమం పూర్తి కాగానే మీ స్థలం మీకు ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సహాయ కార్యదర్శి కోట్ల నీరజ, ఉపాధ్యక్షులు లక్ష్మి తధితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- వంగూరు



వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కూన బాలయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల నుండి బాధపడుతూ మృతి చెందాడు. అది తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ కృష్ణారెడ్డి 5000 ఆర్థిక సాయం అందిం చడంతోపాటు, వీరి కుటుం బానికి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి చందు గోవర్ధన్ తిరుపతయ్య విష్ణు జావిద్ శ్రీరాములు సైదులు భాస్కర్ ఉన్నారు.

పశువుల దొంగతనానికి వచ్చిన జైలుపాలే

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాన్ అనే వ్యక్తికి చెందిన పశువులను దొంగిలించేందుకు వచ్చిన బిజినాపల్లి మండలం కల్వకుంట తండాకు చెందిన మూడవత్ పీర్యా, పాత్ లావత్ రవి అనే వ్యక్తులను గురువారం రిమాండ్ కు పంపినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రామ సమీపంలోని తమ వ్యవసాయ పొలంలో పశువులను కట్టేసి ఇంటికి వచ్చిన అబ్దుల్ ఖాన్ మళ్లీ వేరుశనగ పంటకు నీరు పెట్టేందుకు వెళ్లారు. ఆ సమయంలో దొంగతనానికి వచ్చిన బిజినాపల్లి మండలం కల్వకుంట తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నించగా పరిపారిపోయారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

బేస్ క్యాంపు వాచర్లకు 10 లక్షల ఇన్సూరెన్స్

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ రేంజ్ లో పని చేస్తున్న అటవీ శాఖ అవుట్ సోర్సింగ్ సిబ్బంది, బేస్ క్యాంపు వాచర్లకు, డ్రైవర్లకు, కార్యాలయం లో అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందరికి అటవీ శాఖ తరపున రాష్ట్ర ఆపతి కావాచ్ పాలసీ, వనసంరక్షక్ సేవ సమితి ద్వారా నుండి 10 లక్షల ఇన్సూరెన్స్ బాండ్ లను అందజేశామని రేంజ్ ఆఫీసర్ కొల్లాపూర్ కె చంద్ర శేఖర్ అన్నారు. ఆయనతోపాటుసెక్షన్ అధికారులు, ముజీబ్ ఘోరి, భయ్యన్న, శివకుమార్, నీలేష్, జయరాజ్, మల్లేష్, బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

గోరటి భరత్ కుమార్‌కు చీమర్ల అర్జున్ రెడ్డి ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ వెల్దండ



వెల్దండ మండల పరిధిలో కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి భరత్ కుమార్ అనారోగ్య పరిస్థితితో ఆస్పత్రి లో చికిత్స చేసుకుంటున్నాను. భరత్ కుమార్ అనారోగ్య ఖర్చులకు గాను కల్వకుర్తి నియోజకవర్గం మాజీ వైఎస్ఆర్ టిపి కన్వీనర్ సిమర్ల అర్జున్ రెడ్డి తన వంతుగా రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు భరత్ కుమార్ మిత్రులు అంజి యాదవ్ , నాగరాజులు గురువారం తెలిపారు.

దివ్యాంగులు నిరుత్సాహ పడొద్దు: కలెక్టర్

నవ తెలంగాణ- నాగర్ కర్నూల్

ఉత్సాహంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు, షార్ట్ పుట్ క్రీడా పోటీలో పాల్గొన్న కలెక్టర్, ప్రస్తుత కాలంలో దివ్యాంగులమని నిరుత్సాహపడొద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి దివ్యాంగుల క్రీడలను ప్రారంభించారు. డీడబ్ల్యూవో రాజేశ్వరి, సంబంధిత అధికారులు దివ్యాంగులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ పుట్ ఆటల పోటీలు నిర్వహించగా కలెక్టర్ దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు షార్ట్ పుట్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... దివ్యాంగులు ఇతరులకు ఏవిధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతీ ఏడాది డిసెంబర్ మూడో తేదీన జరుపుకుంటారు.

ఈ ఏడాది కూడా దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందనీ,, ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధపడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సాధారణ ప్రజలు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల మెరుగైన జీవ నానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతిక రంగాల్లో వారికి అవకాశాలు ఉండాలని.తద్వారా దివ్యాంగుల సాధికారతకు శ్రీకారం చుట్టాలని తెలిపినారు.క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు, పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

డిసెంబర్‌లో జాబ్ మేళ : ఎంపీ, ఎమ్మెల్యే



అచ్చంపేట : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో నిరుద్యోగులు అధికంగా ఉన్నారు. వారికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రత్యేకంగా అనేక ప్రైవేట్ కంపెనీలతో చర్చలు జరి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు. గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. డిసెంబర్ 21 22 తేదీలలో వనపర్తి జిల్లా కేంద్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో జాబ్ మేళా, లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. జాతీయ స్థాయిలోని అన్ని బ్యాంకు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని. వారి సూచన మేరకు లోన్ మేళ ,జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో నిరుద్యోగులకు తెలిసే విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో హెల్ప్ డెస్క్ నిర్వహిస్తున్నామన్నారు. 500 కోట్లతో వివిధ ప్రవేటు సంస్థలతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సి ఎస్ ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ పండు నిధులతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ వసతి గృహాలలో మూత్రశాలలు ప్రహరీ గోడలు అన్ని గదులలో ఫ్యాన్లు తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ. అటవీ ఉత్పత్తులు అంతరించిపోవడం వల్ల చెంచులకు ఉపాధి కరువైంది. వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో క్యాండిల్ తయారీ ,అగర్బత్తుల తయారీ, తేనె ప్రాసెసింగ్ ఇలాంటి పనులను త్వరలో అమలు చేస్తామని ఎంపీ వెల్లడించారు. మాదిగ చర్మకారులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో గత తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బల్మూరు మండలం జింకుంట గ్రామ శివారులో లెదర్ పార్క్ ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం పది ఏళ్లుగా లెదర్ పార్క్ గురించి పట్టించుకోలేదు. దీంతో చెప్పులు తయారు చేసే చర్మకారులు ఉపాధి కరువై రోడ్డు పక్కన తెగిన చెప్పులు కుట్టుకుంటూ జీవనం జరుపుతున్నారు. త్వరలోనే లెదర్ పార్కును వినియోగంలోకి తీసుకొచ్చి నల్లమల్ల ప్రాంతంలోని చర్మకారులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, విజయ డెయిరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, నాయకులు కట్ట అనంతరెడ్డి, ఉన్నారు

జిల్లా గ్రంథాలయం భవనం పనులు పూర్తి చేయాలి: డివైఎఫ్ఐ



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉన్న జిల్లా గ్రంథాలయ భవనం పనులను వెంటనే పూర్తి చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గ్రంథాలయం పనులు సంవత్సరాల తరబడి జరుగుతున్నాయని ఆయన అన్నారు ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు నిరుద్యోగులకు ఇప్పుడు ఉన్నటువంటి భవనం సరిపోవడంలేదని ఆయన అన్నారు పేద విద్యార్థులు నిరుద్యోగులకు హైదరా బాద్ లాంటి ప్రాంతాలకు ఆర్థిక స్తోమత లేక ఇక్కడనే చిన్న చిన్న రూములు తీసుకొని ప్రిపేర్ అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దీని ఆసరాగా తీసుకున్న ప్రైవేట్ వ్యక్తులు స్టడీ సెంటర్ల పేరుతో వ్యాపారం చేస్తున్నారని ఆయన విమర్శి ంచారు తుది దశలో ఉన్నటువంటి జిల్లా గ్రంథా లయ పనులను అధికారులు ప్రజాప్రతి నిధులు ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పూర్తి చేసి ప్రారంబి ంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శివరాం, డివైఎఫ్ఐ నాయకులు నవీన్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సమస్యలపై వినతి

- ధర్మ సమాజ పార్టీ



నవతెలంగాణ - బల్మూరు

పేద మధ్యతరగతి బీసీ ఎస్సీ ఎస్టీ బీసీ పజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధ ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో తహస్లిల్దార్ కార్యాలయం డిప్యూటీ తహసిల్దార్ పర్సు నాయక్ కు వినతిపత్రం అందజేశారు అందజేశారు.ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి మహారాజ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టి ఈ బిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం డిప్యూటీ తహసీల్దార్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90శాతం పైన పేద, మధ్యతరగతి వర్గాలైన ప్రజలు ఉన్నారని అంటే దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయని ప్రధానంగా విద్యావైద్యం,ఉపాధి, భూమి,ఇల్లు ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నారు. నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, ప్రజల అర్హతలను బట్టి ఉపాధి అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలని, తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమినిఇవ్వాలన్నారు.

అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంతో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలి.ఈ ఐదు పథకాలకు పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షిరాం ల పేర్లు పెట్టి ప్రభుత్వం పగడ్బందీగా అమలుచేసి రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజలుగా బ్రతుకు తున్న ప్రజల జీవితాలలో సామాజిక, సాంస్కృతిక,ఆర్థిక మార్పుని తీసుకురావాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఐదు డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించని ఎడల పెద్ద ఎత్తున భారీ ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో ధర్మ సమాజ్ పార్టీ బల్మూర్ మండల అధ్యక్షుడు భాస్కర్, శివ,నరేందర్,చంద్ర శేఖర్, మాలిక్, పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

ప్రభుత్వం గ్రామాల్లో రైతులు పండించిన వరిధాన్యం కొనుగోలు చేపట్టేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని వినియో గించుకోవాలని ఏవో నీతి రెడ్డి కోరారు. మండలం లోని ఖానాపూర్లో గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రానికి దాన్యం తెచ్చే ముందు విధిగా తేమ శాతం 14 కన్నా తక్కువ ఉండేలా చూసు కోవాలని సూచించారు. రైతులకు అవసరమైన గన్నీ బ్యాగులను పీఏసీఎస్ సిబ్బంది ద్వారా తీసుకొని దాన్యం బ్యాగ ల్లో నింపి తూకు వేయించుకోవాలని తెలిపారు. ఆమె వెంట మాజీ ఎంపీటీసీ సభ్యులు దారెడ్డి రఘుమారెడ్డి, వంగ రామన్ గౌడ్, జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ మస్కూరి బంగారయ్య, దారెడ్డి కొండారెడ్డి, బోనమోని వెంకటయ్య, ఆంజనేయులు, బాలపీరు. వెంకట్ రెడ్డి, బాలరాజు, పదుమ శ్రీను, ఏఈఓ విష్ణు తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం





నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని వచ్చే పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో మత్స్యకారులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు జంగం సత్యనారాయణ, కార్యదర్శి యాదయ్య,భాషమోని రాములు, శ్రీను,తిరుపతయ్య, రమేష్, సత్యనారాయణ, శివ, వంశీ పాల్గొన్నారు.

పెంటవెల్లి : మంచాలకట్ట గ్రామంలో అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సోమశిల మత్స్య సహకార మార్కెటింగ్ అధ్యక్షులు జి గోవిందు జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరం ఐక్యంగా ఉండి మన సమస్యలపై , బీసీ డీ నుండి బీసీ ఎ మారడానికి మనం నిరంతరం పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాగటి శివుడు, వెంకట నరసింహ, హుస్సేన్, సాయి, నరేష్, నరసింహ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ - బల్మూరు

బల్మూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ని తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు.టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమాలలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు,ప్రధానోపా ధ్యాయులు నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని మండల స్థాయిలో కొల్లాపూర్ బాలికల హైస్కూల్ లో నిర్వహించారు. కొల్లాపూర్ నగర చైర్ పర్సన్ మేకల రమ్య పాల్గొని ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మేకల రమ్య, జనవిజ్ఞాన వేదిక కొల్లాపూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహమూద్, రమణ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహనను పొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గొప్ప విజయాలు సాధిం చాలని సూచించారు.కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు వనజ, పీజీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సురేందర్, వివిధ పాఠశాల యాజమాన్య అధ్యాపక బృందాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారిలో శ్రీ హర్షిత (9వ,తరగతి), వర్షిత్ గుప్తా (8వ,తరగతి) లను ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్‌లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు మల్లేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన



నవ తెలంగాణ- నాగర్ కర్నూల్

నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సందర్శించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపా యాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వరిధాన్యం సన్నరకమా, దొడ్డు రాకమా అని గుర్తించే యంత్రంతో చేసే విధానాన్ని పరిశీలించారు. తేమశాతం పరిశీలించిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా యేర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదుర వుతున్నాయా రైతులను అడిగి ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, తాలు పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ. 500 చొప్పున చెల్లించనుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిప్యూటీ తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ప్యాక్స్ సీఈవో శ్రీనివాసులు, రైతులు తదితరులు ఉన్నారు.

ఘనంగా సివి రామన్ వర్ధంతి



నవతెలంగాణ- బిజినేపల్లి

నవతెలంగాణ మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో సి వి రామన్ 54 వ,వర్ధంతి నీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ సివి రామన్.... మన దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ (చంద్రశేఖర్ వెంకటరామన్)రామన్ ఎఫెక్టు కనిపెట్టాడు 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి వచ్చింది 1954 లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారంతో సత్కరించింది తర్వాత లెనిన్ శాంతి బహుమతిని నైట్ హుడ్ బిరుదు నుకూడా ఆయన అందుకున్నారు ఆయన పరిశోధన ఫలితాలకు గను ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో ఘనంగా సత్కరించిందని గుర్తు చేశారు.భారతదేశంలో సైన్స్ అభివృద్ధికై పాటుపడ్డ మహా శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న మహనీయుడు సి.వి.రామన్.విద్యార్థులు తమ ఆలోచన వదిలిపెట్టి శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలలో ఇ నుమడింప జేయాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రత్నశేఖర్ రాజప్ప అశోక్ కుమార్ ఊర్మిళ విద్యార్థులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్ కు కనీస వేతనం చెల్లించాలి.

నవ తెలంగాణ- వంగూరు

గత 20 సంవత్సరాల నుండి మీటర్ లీడర్స్ గా పని చేస్తున్న మాకు ఎలాంటి ప్రభుత్వ పరంగా బెనిఫిట్స్ లేవని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బిందెల కృష్ణయ్య ఉపాధ్యక్షులు కొలువుల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్స్ యూనియన్ మూడవ వార్షికోత్సవ సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి మీటర్ రీడర్స్ గా సేవలందిస్తున్న గుర్తింపు లేదు ఉద్యోగ భద్రత లేదు ప్రమాద బీమా లేదు, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి కనీస వేతనం 22 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కొత్త సంవత్సరంలో మా డిమాండ్లను అమల్లోకి తేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్ వీరయ్య చిరంజీవి రాజు విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

నర్సరీ ఏర్పాట్లు పరిశీలన..

నవ తెలంగాణ వెల్దండ



వెల్దండ మండల మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఏర్పాటు చేస్తున్న వన నర్సరీ వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి గురువారం సందర్శించే పరిశీలి ంచారు. మొక్కలు నాటేందుకు మట్టి నింపుతున్న బ్యాగులును పరిశీలించి నాణ్యమైన మట్టి నీకు కాలనీ సూచించారు. ప్రతి గ్రామంలో 8500 మొక్కలను పంపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏపీఓ ఈశ్వర్ జి తదితరులు ఉన్నారు.

సైన్స్ తోనే మానవ ప్రగతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



సైన్స్ తోనే పురోగతి సాధ్యమని, సైన్స్ పట్ల విద్యార్థులు జిజ్ఞాస పెంపొంది ంచుకోని నూతన ఆవిష్కరణలు చేయా లని తెలిపారు. మండల విద్యాధికారి సత్య నారాయణ శెట్టి విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక, సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ తిమ్మాజీపేట, జిల్లా పరిషత్ హై స్కూల్ గోరిట, శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల విద్యాధికారి విజేతలను అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జీ ఆర్ శాంసన్, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కిరణ్ కుమార్, కో కన్వీనర్ ప్రేమ్ రాజ్, సైన్స్ ఉపాధ్యాయులు అనిత, అమరసింహరెడ్డి, గీతాంజలి,' పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శుక్రవారం | నవంబర్ 22, 2024 | www.navatelangana.com

మధ్యాహ్న భోజనంలో..

పురుపుగులు రావడం సిగ్గుచేటు

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి





నవతెలంగాణ - మాగనూర్

మండల కేంద్రంలో బుధవారం జరిగిన హైస్కూల్ ఘటనపై సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి బుధవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హైస్కూల్ ఆవరణలో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల అన్నం అందించడం ఈ ప్రభుత్వాన్నికి సిగ్గుచేటని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ - మాగనూరు

నారాయణపేట జిల్లా మాంగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం ఫుడ్ పాయిజన్ ఘటనపై గురువారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాఠశాలను సందర్శించారు. సందర్భంగా అధికారులు ఆర్డీవో,ఫుడ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో వండిన అన్నా న్ని కూడా మాజీ ఎమ్మెల్యే చిట్టెం పరిశీలించగా ఉడికి ఉడకని అన్నం లో పురు గులు వచ్చాయి, స్టాక్ పాయింట్ లో బియ్యం పరిశీలించగా గడ్డలు, గడ్డలుగా ఉండి ఏమాత్రం వండడానికి పనికి రాకుండా ఉంది. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఆహారాన్ని మీ ఇంట్లో పిల్లలకు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా మధ్యాహ్నం భోజనం చేస్తున్న సమయంలో వండినాన్నంలో పురుగుల రావడంతో మేము ఈ అన్నాన్ని తినలేమని మాజీ ఎమ్మెల్యేతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం విద్యార్థులకు మంచి రైసును తెచ్చి వంట వారితో చేయించి మంచి భోజనాన్ని విద్యార్థులకు అందించారు.

ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిని ..

విధుల నుంచి తొలగించాలి

- వివిధ సంఘాల నాయకులు



నవ తెలంగాణ - మాగనూర్

ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని పీడీఎస్‌యూ, అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, డీవైఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిన్న జరిగిన మధ్యాహ్న భోజనం తిని 30 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరిగింది. ఫుడ్ పాయిజన్ కారణమైన వారిని విధుల నుంచి బహిష్కరించాల్సిందిగా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని విద్యార్థి యువజన కుల సంఘాలు డిమాండ్ చేశారు. పర్యవేక్షణకు వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నాయకులు నిలదీశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. భాస్కర్ , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ , ఎమ్మార్పీఎస్ నాయ కులు జీర్గాల నాగేష్ , డీవైఎఫ్ఐ నాయకులు సంతోష్ , పీ వై ఎల్ నాయకులు మల్లేష్‌లు మాట్లాడుతూ ఈ జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన జరగడం ఇప్పటికి మూడుసార్లు కావడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే రేషన్ బియ్యం నాణ్యత లేకపోవడం ఏజెన్సీ వారి నిర్లక్ష్యం,ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఉందని అన్నారు. దీంతో మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరిగిందన్నారు. కలెక్టర్ ఈ సంఘటన పైన పూర్తి విచారణ చేపట్టి విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కారణమైన దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాల్సిందిగా బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. విద్యవ్యవస్థపై , వంట ఏజెన్సీలపై, మధ్యాహ్న భోజనం పై అధికారుల పర్యవేక్షణ ప్రతి రోజు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటన జరిగితే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులను కదిలించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గోవిందు, వెంకటేష్, గోవిందు, రాజు, రాఘవేంద్ర, శ్రీను, గణేష్, నగేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన

భోజనాన్ని అందించాలి : ఏఎంఓ, ఎంఈఓ



నవతెలంగాణ - క్రిష్ణా

పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచిగా ఉడకబెట్టిన గుడ్లను ఇవ్వాలని ఏఎంఓ విద్యాసాగర్, మండల ఎంఈఓ నిజాముద్దీన్ అన్నారు. గురువారం మండలంలోని తంగడిగి, కృష్ణ పాఠశాలను ఆకస్మికంగా వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేసిన వంటలను స్వయంగా తిని పరిశీలించారు. అనంతరం వంట ఏజెన్సీలకు పలు సూచ నలను చేశారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని బియ్యాన్ని శుభ్రంగా చెరిగి పురుగులు లేకుండా చూసుకోవాలని సూచించారు, విద్యార్థులకు మంచిగా ఉడికిన అన్నంతో పాటు ఉడకబెట్టిన గుడ్లను పెట్టాలని పాడై ఉంటే వాటిని తీసివేయాలని సూచించారు, విద్యార్థులు తినకముందే పాఠశాలలోని ఉపాధ్యాయుడు ఆహారాన్ని సేవించిన తర్వాతే విద్యార్థులకు పెట్టాలని వంట చేసే పనిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ పర్యవేక్షణలో శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు విరుపాక్షప్ప, తాయప్ప ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్





నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. సింగారం మలుపు దారిలో గల జిల్లా నూతన కలెక్టరేట్ సముదాయం సమీపంలోని స్థలంతో పాటు డీఆర్డీఓ కార్యాలయ వక్కనున్న స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లా మహిళా సమాఖ్య భవన డిజైన్ ఆధారంగా స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డీఆర్డీఓ కార్యాలయం వెనక భాగంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే పెట్రోల్ బంక్ ను కలెక్టర్ పరిశీలించారు.

ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

• ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిధిలో నిత్యం శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించి అట్టి కేసులలో సరైన సాక్షదారాలను సేకరించి సాకేతికతను జోడించి త్వరగా కేసులను చేదించాలని ఎస్పీ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసులను న్యాయ అధికారాలతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురించి ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తూ అధికారులకు వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచిపేరు తేవాలని అన్నారు. ప్రాపర్టీ నేరాల నియం త్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేరాలు జరిగిన వెంటనే తగిన సాక్షాదారాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను త్వరగా చేదించాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్‌గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సాధించాలని పాత నేరస్తులు జైలు నుండి విడుదలైన వారి పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియ ంత్రణ గురించి సీసీ కెమెరాల ఆవశ్యకతపై గ్రామాలలో పట్టణాలలో ఆయా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, హైవే, నేషనల్ హైవేల పై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, జిల్లా పరిధిలో నిత్యం స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించి ఆకస్మిక వాహనాల తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై దృష్టి సాధించాలని వెంటనే ట్రేస్ చేయాలని అధికారులకు సూచించారు. సామాజిక అంశాలపై లోకల్ పోలీసులు, షీ టీమ్స్, పోలీస్ కళాబృందం వారు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, దస్రు నాయక్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, కుర్మయ్య రామ్ లాల్ , రమేష్, ఎస్.ఎం.నవీద్, మురళీ, బాగ్య లక్ష్మిరెడ్డి, అశోక్ బాబు, సునిత, వసంత, ఐటీ కోర్ టీమ్ తది తరులు పాల్గొన్నారు.



తంగిడిగిలో తాగు నీటి ఎద్దడి

• ఇబ్బందుల్లో గ్రామస్తులు- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - క్రిష్ణా

మండలంలోని తంగడిగి గ్రామంలో ఐదు రోజుల నుంచి తాగే నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్ల ప్రారంభించినప్పటి నుంచి గ్రామానికి అసలే రావని గ్రామంలో బోర్వెల్ నీటి సరఫరా అవుతుంది. అవి కూడా ఐదు రోజుల నుంచి రావట్లేదని వంట చేయడానికి నిత్యవసర కార్యకలాపాలకు ఏమి చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గతిలేక కొనుక్కొని తెచ్చి వంట చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సరిహద్దున రెండు నదులు కృష్ణ, బీమా పారుతున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామానికి మిషన్ భగీరథ కానీ, పక్కనే ఉన్న నది నీరు కానీ అందించడంలో ప్రభుత్వ విఫలమవుతున్నవని వాపోయారు. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తమ గ్రామ పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు నీటి సమస్యపై గ్రామ కార్యదర్శిని అడగగా పంచాయతీలో నిధులు లేవని చేసిన పనులకే నిధులు పెండింగ్లో ఉన్నాయని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేసిన పనులకు ఖర్చయిన మొత్తం కన్నా చాలా తక్కువ రికార్డులు చేస్తున్నారని, దీంతో నష్టం వాటిల్లుతుందని వివరణ ఇచ్చారు. వెంటనే అధికారులు స్పందించి నీళ్ల అందించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.



వెంటనే మరమ్మతుల పనులు చేపడతాం

ఐదు రోజుల నుంచి నీళ్ల రావడంలేదని తెలియదు. మొత్తం సమాచారం తెలుసుకొని గ్రామాల్లో ఏర్పడిన నీటి సమస్యను వెంటనే తీర్చడానికి కృషి చేస్తాం. గ్రామ కార్యదర్శితో మాట్లాడి రిపేరు పనులు మొదలుపెట్టి వెంటనే నీరందిస్తాం.

-ఎంపీడీవో జానయ్య

అక్రమ అరెస్టులకు ఖండన : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - మక్తల్

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్, సీపీఐ(ఎం) ఏరియాకమిటీ సభ్యులు శివ, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి అశోక్‌లను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సీపీఐ(ఎం) వామపక్షాల ఆధ్వర్యంలో ఖం డించారు. లగచెర్ల గ్రామాన్ని సందర్శించడంకై వెళ్లే కార్యక్రమాన్ని దృష్టిలో ఉం చుకొని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) శ్రేణులను అరెస్టు చేయడాన్ని తీవ్ర ంగా ఖండిస్తున్నామనినాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అను సరించిన అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ - మక్తల్

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మఖ్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. మాద్వార్ కు చెందిన రవికి రూ. 60 వేలు, లింగంపల్లి వాసి సిద్దమ్మకు రూ. 38వేలు, దాసర్ దొడ్డికి చెందిన ఎల్లప్పకు రూ. 24 వేలు, లింగంపల్లి కి చెందిన రాము గౌడ్ కు రూ. 18వేల చెక్కులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ అధ్యక్షుడు రవికుమార్, నేతలు చంద్రకాంత్ గౌడ్, కోళ్ల వెంకటేష్, కావలి రాజేందర్,నగేష్‌యాదవ్,అస్మద్దీన్,గుంతలి రవి,సురేష్ పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని నిల్‌గుర్తి , లక్ష్మీపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు గురువారం ఎంఈఓ రామచంద్రచారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యాబోధనలో చేస్తున్నారని తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధనలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూ చించారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో పార్ట్-2 లో భాగంగా వచ్చిన పుస్తకాల పంపిణీ జరుగుతున్న వాటిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్న భోజన విధులను..

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పజెప్పాలి

- కే టీ దొడ్డి మండల శాఖ

నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండలంలో గురువారం మండల కేంద్రంలోని పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన అమలు అనేవి ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కత్తి మీద సాము లాంటిదని, విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా మధ్యాహ్న భోజన విధుల ఒత్తిడీ తగ్గించుటకు ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు భాధ్యతలు అప్పగించి, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించి, తరగతి గదులలో మరింత మెరుగ్గా పనిచేయుటకు అవకాశం కల్పించాలని పీ ఆర్ టీ యూ కేటీ మండల శాఖ పక్షాన జిల్లా అధికారులను స్పందించాలని ఆయన ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్య క్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిచంద్రశేఖర్ , ప్రధాన గౌరవ అధ్యక్షులు మోహన్,మురళి,మండలకార్యదర్శిగా డి పాంటన్న తది ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మత్స్య శాఖ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం పేట జిల్లా అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్, ముదిరాజ్ పేట జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెరువులు కుంటల పై సభ్యత్వం కొరకై 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యులకు సభ్యత్వాన్ని ఎటువంటి సిక్కంతో సంబంధం లేకుండా వారి పేర్లను నమోదు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు బీమా మాదిరిగా మత్స్య కార్మిక బీమాను రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అందించాలని కోరారు. నారాయణపేట జిల్లా ను రాష్ట్రంలో నెంబర్ వన్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా డీ ఎఫ్ ఓ రహమాన్, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, దామరగిద్ద పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు నరసింహనాయుదు జిల్లా డైరెక్టర్లు ఆనంద్, రామకృష్ణ, హనుమంతు, శ్రీనివాస్, మరియు ముదిరాజ్ నాయకులు మత్స్య కారులు పాల్గొనడం పాల్గొన్నారు.

హూసురు ఘటనకు నిరసనగా .. న్యాయవాదులు విధుల బహిష్కరణ



నవ తెలంగాణ - అలంపూర్

తమిళనాడు రాష్ట్రంలోని హూసురు పట్టణంలో న్యాయవాదిపై దాడికి నిరసనగా అలంపూర్ న్యాయవాదులు రెండురోజులు కోర్ట్ విధులకు హాజరు కారాదని గురువారం తీర్మానించారు. ఈ సందర్భంగా అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ అధ్యక్షతన ఉదయం అలంపూర్ కోర్టులో న్యాయ వాదులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు రోజులు కోర్ట్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని న్యాయవాదులందరు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సురేష్ కుమార్ తెలిపారు. తీర్మానంకు సంబంధించిన పత్రాన్ని అలంపూర్ న్యాయమూర్తి మిథున్ తేజకు అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం విధులు బహిష్కరించిన న్యాయవాదులు కోర్ట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అన్యాయానికి గురైనవారు ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయపోరాటం చేయాలి కానీ భౌతిక దాడులకు పాల్పడడం అనాగరిక చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లిపెద్ది సురేష్ కుమార్, కార్య దర్శి ఆంజనేయులు, కోశాధికారి గవ్వల శ్రీనివాసులు, న్యాయవాదులు నారాయణ్ రెడ్డి, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీధర్ రెడ్డి, గజేం ద్రుడు,వెంకటరాముడు,రాజేశ్వరి, మధు పాల్గొన్నారు.



విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్యం : ఎంఈఓ

అలంపూర్ : పాఠశాలల్లో విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్యం పెంపొందుతుందని మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవం పిల్లల పండగ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హరిజనవాడలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సీనియర్ విద్యార్థులకు సెల్ ఫోన్ లాభనష్టాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జూనియర్ విద్యార్థులకు పాఠశాల విద్య క్రమశిక్షణ అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 38 మంది విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ అశోక్ కుమార్, రిటైర్డ్ తెలుగు పండితులు ఈ.వెంకట్రామయ్య శెట్టి, జిహెచ్ఎం అమరేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిభ పోటీలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం వినోదంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ వేదికలు లేక వారి నైపుణ్యం మధ్యలోనే ఆగిపోతుందన్నారు. బావి భారత పౌరులు కాబోయే కవులు, రచయితలు, గాయకులు వంటి కళా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి సాంస్కృతిక పోటీలు అవసరమన్నారు. వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసేందుకు ప్రతిభా పోటీలు దోహతపడతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, మహబూసాబ్, చంద్రశేఖర్, పార్వతమ్మ, బలగం నాగరాజు, లక్ష్మీకాంత, సోమన్న, ప్రజానాట్యమండలి నాయకులు అలీ అక్బర్, ఆశన్న, నరసింహ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | నవంబర్ 22, 2024 | www.navatelangana.com



నిందితుల రిమాండ్

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

దాయాదుల దాడిలో ఒకరు మృతి చెందిన ఘటనలో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హరిజన నల్లన్న పొలం దగ్గర ఉండగా పక్క పొలం వాళ్ల పాలికాలైన బెండల్ హుస్సేన్లు, బెండల్ చిన్న తిమ్మప్ప, కుంటేన్న, చిన్న తిమ్మప్ప తమ పొలంలో గొర్రెలను మేపడానికి తీసుకొని రాగా.. నల్లన్న అతని కొడుకు సంజీవ్‌లు మా పొలంలో ఇంకా పత్తి ఉంది కదా గొర్రెలు ఎలా మేపుతారని అడగగా ముగ్గురు కలిసి గొడవకుదిగి నల్లన్నను, సంజీవ్‌ను కట్టెలతో రాళ్లతో దాడి చేశా రని, నల్లన్న తలకు బలమైన రక్త గాయమై ఉలుకు పలుకు లేకుండా కింద పడిపోయాడని నల్లన్న భార్యలక్ష్మి తన అన్న హరిజన ఆంజనేయులుకు ఫోన్ చేసి తెలిపారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది సహాయంతోనల్లన్నను చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి ఈయన పరిస్థితి విష మంగా ఉందని తెలుప డంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరసటి రోజు తేదీ 2024 నవం బర్ 6న ఉదయం 11 గంటలకు గట్టు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగాపై ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నెంబర్ 177/2024 U/S 118(1), 352, r/w 3(5) BNS.2024 నవంబర్ 18న నల్లన్న మరణించిన ందున మర్డర్ కేసుగా మారుస్తూ సెక్షన్ 103(1)బీఎన్ఎస్ జతచేసినట్లు తెలిపారు.

కేసు వివరాలు..

2024 నవంబర్ 15న మధ్యాహ్నం 12:30 గంటలకు (అరగిద్ద గ్రామ శివారులోని సర్వే నెంబర్ 66, 67 తమ్మలోళ్ల బావి) హరిజన నల్లన్న పొలం దగ్గర ఉండగా పక్క పొలం వాళ్ల పాలికాలైన బెండల్ కుంటేన్న, చిన్న తిమ్మప్ప, హుస్సేన్లు తమ పొలంలో గొర్రెలను మేపడానికి తీసుకొని రాగా నల్లన్న అతని కొడుకు సంజీవ్లు మా పొలంలో ఇంకా పత్తి ఉంది కదా గొర్రెలు ఎలా మేపుతారని అడగగా ముగ్గురు కలిసి గొడవకు దిగారు. అప్పుడు వీరిరువురికి పొలం విషయంలో గొడవలు వున్నందున, ప్రతి పనికి అడ్డం వస్తున్నాడని ఎలాగైనా చంపేస్తే సమస్య తీరిపోతుందని అనుకోని ముగ్గురం కలిసి వారి దగ్గరికి వెళ్లి, మా పొలం లోకి గొర్రెలు ఎందుకు రానివ్వడం లేదని బూతు మాటలు తిడుతూ గోడవకి దిగి కుంటేన్న ఏ-3 నల్లన్నని గట్టిగా పట్టుకునగా, హుస్సైన్ ఏ-1 అక్కడ వున్న కానుగ బండిగుంజ కట్టెను తీసుకొని ఆయన తలపై బలంగా కొట్టాడు.తిమ్మప్ప ఏ-2 అక్కడే ఉన్నా మరో కట్టేతో తొడపై కొట్టినట్లు తెలిపారు. అప్పుడు ఆయన కొడుకు సంజీవ్ అడ్డం రాగా, సంజీవ్‌ను కూడా కట్టేలతో రాయితో వీపుపై కాలిపై దాడి చేశారుని తెలిపారు. అప్పుడు సంజీవు అక్కడ నుంచి పారిపోయాడు. నల్లన్న తలకు బలమైన గాయమై, రక్తం కారుతూ ఉలుకు పలుకులేకుండా కిందపడిపోయాడు. తర్వాత నల్లన్నను చికిత్సల నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని సూచించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొడుతూ తలలో రక్తం గడ్డ కట్టి తేదీ 18.11.2024 అర్ధరాత్రి మృతి చెందాడు.

స్వాధీనపరచుకున్న వస్తువులు ..

రక్తం అంటిన కానుగ బండిగుంజ కట్టే ఏ-1. బెండాల్ హుస్సేన్ దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నారు.

నేరాన్ని ఛేదించిన విధానం..

మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే ముద్దాయిలు ముగ్గురు(ఏ1, ఏ-3లు) ఊరు నుంచి పారిపోయారు. తర్వాత ఎస్పీ టీ శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు.. డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో టంగుటూరి శ్రీను సీఐ గద్వాల్, ఎస్ఐ కే. టీ మల్లేష్, గట్టు పీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో సాంకేతిక నైపుణ్యం ఆదారంగా తేది 20.11.2024 నిందితుల గురించి నమ్మదగిన సమాచారం రాగా మల్దకల్ కొత్త బస్ స్టాండ్ దగ్గర పట్టుకొని, అరెస్టు చేసి కానుగా గుంజకట్టెను స్వాధీనం చేసుకోని అదేరోజు సాయంత్రం రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి

- ఎంఈఓ సురేష్



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను మల్దకల్ ఎంఈఓ సురేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సమాజంలో చాలారకాల మూఢనమ్మకాలు మన చుట్టూ జరుగుతూ ఉంటాయని, వీటన్నిటికీ పరిష్కారం సైన్స్ చూపుతుందని, నిత్య జీవితంలో సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని, శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని సూచిస్తూ విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి, వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి, శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి తోడ్పడే విధంగా సైన్స్ పరీక్ష నిర్వహించారు. సైన్స్ ప్రతిభ పరీక్షను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు,ఆంగ్ల మాధ్యమాల వారీగా నిర్వహించారు. మండల స్థాయి ప్రథమ విజేతలుగా ఇంగ్లీష్ మీడియం - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు, తెలుగు మీడియం - కేజీబీవీ గట్టురెసి డెన్షియల్ విభాగంలో సోషల్ వెల్ఫేర్ సీ ఓ ఈ గట్టు విద్యార్థులు నిలిచారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నెల 28న గద్వాలలో జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్ను నరసిం హులుగౌడ్, జావేద్ , ఐలప్ప , అశోక్ , నర్సింహులు ,శ్రీ రాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని జెడ్.పీ.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ ధరూరు డీప వీ మార్లబీడు టీ జీ డబ్ల్యు ఆర్ఎస్ రేవులపల్లి గుడ్డం దొడ్డి ధరూర్, మార్ల బీడుమోడల్ స్కూల్ రేవులపల్లి, గురుకుల గూడెం దొడ్డి జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్,కన్వీనర్ .ఎల్లస్వామి , సంపత్ కుమార్, అరవింద్ మైఖేల్, శ్రీధర్ ,రాధిక భాయ్ .సంజీవ్, రాజు పాల్గొన్నారు.



ఎంఆర్‌పీ ధరలకు ఎరువులను విక్రయించాలి

- మండల వ్యవసాయ అధికారి హనుమంత్‌రెడ్డి

నవతెలంగాణ - గట్టు



ఎరువుల విక్రయదారులు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి హనుమంత్‌రెడ్డి సూచించారు. గురువారం రైతు వేదికలో రైతులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా అంతర్జాతీయ పరిణా మాల దృశ్య ముడి సరుకు ధరలు పెరిగి ఉత్పత్తి తగ్గిపోవడంతో డీఏపీ కొరత ఏర్పడుతుందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని డీలర్లు రైతులకు అవసరమయ్యే డీఏపీని నిలువ చేసుకోవాలని అన్నారు. డీఏపీలకు ప్రత్యామ్నాయంగా యాసంగి పంటలను నానో డీఏపీ , కాంప్లెక్స్ ఎరువులను వాడాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా..

జనరంజక పాలన



- ధూం..ధాంగా సాగిన కళా ప్రదర్శనలు
- ప్రతిబింభించిన తెలంగాణ సంస్కృతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతూ జనరంజక పాలనను అందిస్తోందని అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడా ది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబు రాలు ఘనంగా జరిగాయి. అట్టహాసపు ఏర్పాట్లతో ఆహ్లాద కర వాతావరణంలో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో ఖ్బుం దం ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటు తూ, ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కృ రింప జేశారు. ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్లు లక్ష్మీనా రా యణ నరసింహారావు, సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలే ఖ్య పుంజాల అన్ని శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ, యువకులు, విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొని ఎంతో ఆసక్తి తో కళాకారుల ప్రదర్శనలను తిలక ించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు, ట్రాన్స్ జండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుం చి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచి ందన్నారు. ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను కూడా 1835 కి పెంచిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా మార్చి, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు "ప్రజావాణి"కి శ్రీకారం చుట్టి, వారంలో రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. రూ.500లకే వంటగ్యాస్ సిలెండర్ సరఫరా, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తోందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణాలో రైతులకు రూ. 31 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసి అన్నదాతల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుందని అ న్నారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు క్వింటాల్‌కు రూ.500 రూపాయల బోనస్ అందిస్తోందని తెలిపారు. ఏడాది కాలంలోనే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తూ, నిరుద్యోగ యువతలో భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ ను ప్రకటించిందని గుర్తు చేశారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్స్, మెస్ చార్జీలను గణనీయంగా పెంచిందని, పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ మౌలిక సదుపాయాలు పెంపొందిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పరంగా ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ఇంటింటి సమగ్ర సర్వే జరిపిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ)నర్సింగ రావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, వడ్డేపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ సూరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పీఏసీఎస్ డైరెక్టర్ సుభాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగు పేట శివాలయంలో గద్వాల మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, కులవృత్తి చాపల వేటను మత్స్యకారులకు వృత్తిపరమైన వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని. భవిష్యత్తులో మత్స్యకారులను కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని సీఎంని కోరారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రత్యేకంగా వారికి తన వంతు సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. అదే విధంగా మత్స్యకారుల అభివృద్ధి, ఆర్థికంగా బలోపేతానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ దౌలు, టీ.శ్రీను, నరహరి గౌడ్ రిజ్వాన్, నాయకులు గోవిందు , సతీష్ , వంట భాస్కర్, దౌలన్న , లక్ష్మన్న, కురుమన్న, మధు, హనుమంతు , ఆంజనేయులు, కొత్త గణేష్ , పరశురాముడు, చందు, పాండు, హరి, ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్



ధరూర్ మండలం,గార్లపాడు గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్లపాడు సొసైటీ అధ్యక్షులు పరుశరాముడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ముందుగా ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ నరసింహులు ముదిరాజ్‌లకు గార్లపాడు ముదిరాజ్ యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్సకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ , నరసింహులు ముదిరాజ్, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు పుల్లూరు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, గద్వాల్ తాలూకా అధ్యక్షుడు జగదీష్, గార్లపాడు తిప్పన, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, జిల్లా ఉపా ధ్యక్షులు గోబుర్ శ్రీను,గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవయి నరసింహులు, చాపల చిన్న, ఎల్కూర్ మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, అంజి, గద్వాల్ పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



అంబాభవానీ రథోత్సవంలో.. ఎమ్మెల్యే

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలో వెలసిన అంబాభవానీ జాతర సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గట్టు మండలంలో మండల ప్రజలకు ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో అంబా భవానీ జాతర ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడీ పరిశ్రమలు, రైతు లు వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందాలని, అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యా ర్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, వ్యవ సాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ బజారి, ఆంజ నే యులు, నాయకులు మోహన్ గౌడ్, చంద్రశేఖర్ , సంతోష్ , రాజప్ప, నాగేంద్ర యాదవ్, రంజిత్ రెడ్డి, ప్రవీణ్ , నాగార్జున, దేవాలయం కమిటీ సభ్యులు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న..
గోంగళ్ల రంజిత్ కుమార్

మండలం కేంద్రంలోని అంబా భవానీ రథోత్సవం సందర్భంగా అమ్మవారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ల రంజిత్‌కుమార్‌దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ఆశీ స్సులు ఎప్పుడూ మనందరిపై ఉండాలని వేడుకున్న ట్లు తెలి పారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి గొం గళ్ల రంజిత్ కుమార్‌ను నడిగడ్డ హక్కుల పో రా టసమితి మండల నాయకుడు వాసు సన్మానించారు.

ప్రత్యేక పూజలు..

మండల కేంద్రంలో వెలసిన మాతా అంబా భవానీ జాతర సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు అంబా భవానీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మవారి ఆశీస్సు లను పొందారు. అనంతరం బీఆర్ఎస్ కార్యక ర్తలు బాసు హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. అన్ని రంగాలలో ప్రజలు అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జయసింహ రెడ్డి,నూర్ పాషా మోనేష్,ముని మర్యా,గట్టు టీఆరెస్ వెంకటేష్,బాసు గోపాల్, ఎస్.రాము,రాజు నాయుడు,రోల్లి కృష్ణ,ముని,కొళాయి భాస్కర్,కంగారు తిమ్మప్ప, ఎస్ అంజి, కృష్ణ, డోర్నల వీరేష్, సామెల్, నర్సింహా, వంశీ, గంగాధర్, అనిల్, కరెప్ప, రాజు, సిద్దు, వీరన్న, రాజు, రాముడు, రవి, నల్లగట్ల రాముడు, గంగాధర్, పరిషరాముడు, వీరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





డేటా ఎంట్రీ ప్రక్రియలో..
పొరపాట్లకు తావివ్వొద్దు

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే పూర్తయిన తర్వాత సర్వే ఫారాలలోని అన్ని వివరాలను కంప్యూటర్లలో నమోదు చేయాల్సి ఉంటుందని, వివరాల నమోదు విషయంలో ఆపరేటర్లు ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు ఫీల్డ్ విసిట్ పూర్తిచేసిన వెంటనే, వారి సమక్షంలోనే డేటా ఎంట్రీ ప్రారంభించాలని అన్నారు. డేటాఎంట్రీ ఆపరేటర్లను ఇప్పటికే గుర్తించి, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఆపరేటర్లు కంప్యూటర్లో నమోదు చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించాలని,ఆ ఫారాలలో ఏం ఉంటే ఆ వివరాలనే నమోదు చేయాలని తెలిపారు. కుటుంబ వివరాల నమో దును గోప్యంగా ఉంచాలని అన్నారు. మండలాల లాగిన్‌లకు యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు అందజేస్తామని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే సాఫ్ట్‌వేర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు డేటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.శిక్షణలో డేటా ఎంట్రీ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని,సర్వే విజయ వంతం కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచా యత్ రాజ్, మున్సిపాలిటీ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం ..
మధ్యాహ్న భోజనాన్ని అందించాలి : ఎంఈఓ



నవతెలంగాణ - గట్టు

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంఈఓ నల్లారెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని అంతపల్లి గ్రామంలోని పాఠశాలను ఎంఈఓ నల్లారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్, విద్యార్థుల ప్రతిభ పరిశీలించారు. ఇన్ఎఎస్ మార్క్స్ టెక్స్ ఎగ్జామ్ పేపర్‌ను పరిశీలించి సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం అందించాలని అన్నారు.వంటగది శుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. ఎంవీ ఫౌండేషన్‌లో భాగంగా నెమలిక బుక్‌లను చదివించి రేమిడియల్‌ని పరిశీలించారు.

రికార్డుల పరిశీలన..

నవతెలంగాణ - ధరూర్



మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల భీంపురం ప్రాథమిక పాఠశాల, ఎనుములోనిపల్లి పాఠశాలలను మండల విద్యాధికారి రవీంద్ర బాబు గురువారం సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం ,పాఠశాల రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలు తదితర వాటిపై పరిశీలించారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు వారి సామర్థ్యాలు ఎలా ఉన్నాయో అని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భౌతిక కాయానికి నివాళి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన కురువ వీరేష్ భార్య లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట, నూర్ పాషా, మోనేష్, రాజు నాయుడు, రాయపురం వీరేష్,ముని మౌర్య, తిరుమలేష్, రెహమాన్, గంజిపేట రాజు, అబ్దుల్ భాష ,గంగాధర్, శివ, రవి, వీరేష్, కురువ రాముడు, కామేష్ తదితరులు ఉన్నారు.